క్లుప్తంగా

ధారూరు ఏఓగా సూర్యప్రకాశ్

ధారూరు: ధారూరు మండల నూతన వ్యవసాయ అధికారిగా సూర్యప్రకాశ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన బషీరాబాద్ మండలం నుంచి ధారూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఏఓగా ఉన్న ఝాన్సీలక్ష్మిని సంగారెడ్డికి బదిలీ చేశారు. ఆమె స్థానంలో వికారాబాద్ ఇంచార్జి ఏఓగా జ్యోతి కొనసాగారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కుల్కచర్ల: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకచొరవ తీసుకోవాలని చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం చౌడపూర్ తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్ చారిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభు, స్థానిక నాయకులు రాము, నీల్యానాయక్, లాలునాయక్, శరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి



సర్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కుల్కచర్ల: గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో పని చేస్తున్న ఏఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. గురువారం సెక్రెటేరియేట్‌లో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి ఏఎన్‌ఎంలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పది నెలలుగా ఏఎన్‌ఎంలకు జీతాలు రావడంలేదని దీంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏఎన్‌ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు



కంటి పరీక్ష చేస్తున్న లయన్ హరినాథ్

కొడంగల్: కొడంగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు అప్తాల్మిక్ అధికారి లయన్ హరినాథ్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 25 మందికి పరీక్షలు చేశారు. అందులో 15 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. మిగిలిన వారికి బీపీ, షుగర్ ఇతర సమస్యలు ఉండడం వల్ల ఆపరేషన్ల కోసం ఎంపిక చేయలేదన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు భీంరాజు పాల్గొన్నారు.

పాఠశాలలోనే ఇంటింటి సర్వే

తాండూరు రూరల్: మల్కాపూర్‌లో ఇంటింటి సర్వే వివాదస్పదమైంది. గురువారం మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బాబ్యానాయక్‌తో పాటు మరికొంత మంది ఎన్యుమరేటర్లు మధ్యాహ్నం పాఠశాల్లోనే సర్వే చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి క్షుణంగా సర్వే చేయాల్సిన ఎన్యుమరేటర్లు పాఠశాల్లోనే గ్రామస్తులను పిలిపించుకుని సర్వే చేయడంపై వివాదస్పదంమైంది. గ్రామానికి చెందిన యువకులు హెచ్‌ఎంను పాఠశాల్లో ఎందుకు సర్వే చేస్తున్నారని ప్రశ్నించగా హెచ్‌ఎం తనిష్టం అన్నట్లు బదులిచ్చారన్నారు. ఈ విషయమై ఎంపీడీఓ, ఎంఈఓకు ఫిర్యాదు చేసినట్లు యువకులు తెలిపారు.



సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు



కొడంగల్ రూరల్: పట్టణంలోని జీసీపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



పెద్దేముల్: స్వామి వివేకానంద పాఠశాలల్లో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



బొంరాస్‌పేట: గాజులకుంట తండాలో అంగన్‌వాడీ చిన్నారులు



బొంరాస్‌పేట: చౌదర్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవం



మర్పల్లి: కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో

నేటి బాలలే రేపటి పౌరులు

నియోజకవర్గంలోని ఆయా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజును బాలలదినోత్సవంగా నిర్వహించుకోవడం పరిపాటి. ఆయా పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, రాజకీయనాయకులు నెహ్రూచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. దేశానికి నెహ్రూచేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులను నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందన్నారు.



దోమ: బాలికల పాఠశాలలో మొక్క నాటుతున్న ఎంఈఓ వెంకట్



కొడంగల్ రూరల్: పాతకొడంగల్ పాఠశాలలో తల్లిదండ్రులతో పాఠశాల హెచ్‌ఎం పద్మజ్యోతి



పరిగి: నంబర్ వన్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



బంట్వారం: కోట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వయం పరిపాలన వేడుకలు



తాండూరు రూరల్: జ్యోతిరావుపూలే బాలికల వసతి గృహంలో..



దుద్యాల్: హస్నాబాద్ పాఠశాలలో బాలల దినోత్సవం



కుల్కచర్ల: బాలల దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు కలిగించొద్దు



మాట్లాడుతున్న డీఆర్డీఓ శ్రీనివాస్



దుద్యాల్: గౌరారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వేణుగోపాల్



కుల్కచర్ల: సాల్వీడులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీఓ శ్రీనివాస్

డీఆర్డీఓ శ్రీనివాస్

దోమ: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని డీఆర్డీఓ శ్రీనివాస్ తెలిపారు. గురువారం దోమ మండల పరిధిలోని మోత్కూర్, దోమ, బొంపల్లి, పాలేపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో గోనేసంచులు అందుబాటులో ఉండాలని, సుత్తీళ్లు, మంచినీరు, ఫస్ట్‌ఎయిడ్ కిట్లు ఉంచుకోవాలన్నారు. రైతులు తీసుకువచ్చే ధాన్యాలను క్రమం తప్పకుండా తీసుకుంటూ, తుకాల్లో మోసం లేకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలన్నారు. రైతుల నుంచి ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్‌బాబు, నెహ్రూ యువకేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ ఐజయ్య, ఎంపీఓ సోమలింగం, ఏపీఎం సురేశ్, ఏపీఓ దస్తయ్య, ఐకేపీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పరిధిలోని గౌరారంలో కొడంగల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆకారం వేణుగోపాల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు నాణ్యమైన దొడ్డు రకం వరి ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. దొడ్డు రకం గ్రేడ్–1 రకానికి క్వింటాల్ రూ.2,320ల మద్దతు ధర ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సిములు, కాంగ్రెస్ నాయకులు సీసీ వెంకటయ్య, సీతారం, పులిందర్ రెడ్డి పీఏసీఎస్ డైరెక్టర్ ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్ల: రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం సేకరించాలని డీఆర్డీఓ శ్రీనివాస్ అన్నారు. ఘణపూర్, సాల్వీడు గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీఎం శోభ, సీసీ వెంకటనర్సింలు పాల్గొన్నారు.

వంద శాతం హాజరయ్యేలా కృషి

ఎంఈఓ నర్సింగ్‌రావు

పెద్దేముల్: పాఠశాలలో విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు పేర్కొన్నారు. గురువారం ఆత్కూర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. పిల్లల యెక్క విద్యా సామర్థ్యాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. డిసెంబర్ 4న నిర్వహించనున్న జాతీయ సర్వే సాధన పరీక్షలకు మూడో తరగతి విద్యార్థులను సంసిద్ధులను చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలల్లో వంద శాతం హాజరు ఉండేలా చూసుకోవాలన్నారు. మెను ప్రకారం మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలన్నారు. సోమవారం, బుధవారం, శుక్రవారం మూడు రోజులు తప్పకుండా గుడ్లు ఇవ్వాలన్నారు. గుడ్లు ఇవ్వడం లేదని ఫిర్యాదులు వస్తే బిల్లులు నిలిపేస్తామని హెచ్చరించారు. కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు సెలవు పెట్టిన, ఎక్కడికైన వెళ్లినా ఆయా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా సమయపాలన పాటించాలని సూచించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న నర్సింగ్‌రావు

దోమలో..

దోమ: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతీ విద్యార్థి పాఠ్యాంశాలను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని జిల్లా సీఎంఓ (కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్) రజిని అన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలతో పాటు దిర్సంపల్లిలోని పాఠశాలలను ఎంఈఓ వెంకట్‌తో కలసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి కమం తప్పకుండా హాజరు కావాలన్నారు. పాఠ్యాంశాలను శ్రద్ధతో వినాలన్నారు. అనంతరం కేజీబీవీలో ఎస్ఓ చైతన్య సీఎంఓ, ఎంఈఓను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

- డీసీఓ నాగలింగచారి, కుల్కచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య
- సహకార సంఘం జెండా ఆవిష్కరణ



మోమిన్‌పేట: జెండా ఎగుర వేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



కుల్కచర్లలో డీసీఓ నాగలింగచారి, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య తదితరులు

కుల్కచర్ల: రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీఓ నాగలింగచారి, కుల్కచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 71వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతాంగ అభ్యున్నతికి సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పీఏసీఎస్ సీఈఓ బక్కారెడ్డి, పీఏసీఎస్ డైరక్టర్లు కొండయ్య, నర్సింలు, భీమయ్య, రత్నమ్మ, కుల్కచర్ల మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, నర్సింలు, చంద్రయ్య, శ్రీను, యాదయ్య, అజ్మత్, నర్సింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు రైతులకు వెన్నెముక లాంటివని పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మోమిన్‌పేట వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలో జెండా ఎగుర వేశారు. పరపతి సంఘం సీఈఓ శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో..

యాలాల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటీ కార్యదర్శి వేణు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ శివప్రసాద్, స్టాఫ్ అసిస్టెంట్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

సామాజిక కార్యకర్త సత్యమూర్తి

తాండూరు టౌన్: ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సామాజిక కార్యకర్త దొరశెట్టి సత్యమూర్తి పేర్కొన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం 23వ వార్డు వాల్మీకినగర్‌లో పలువురికి ట్రావెలింగ్ బ్యాగు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలందరి ఇళ్లల్లో దీపావళి కాంతులు వెదజల్లాలని కోరుతున్నట్లు చెప్పారు. తనకు ఎల్లవేళలా అండగా ఉన్న వాల్మీకినగర్ వాసులకు తన వంతు సాయం అందిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని పేర్కొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర సర్వే

కుల్కచర్ల: కులగణనను ఎన్యుమరేటర్లు ఖచ్చితత్వంతో నిర్వహించాలని కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వేలో ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దన్నారు. పంచాయతీ కార్యదర్శి సంజీవన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ జంబు వెంకటయ్య, ఎన్యుమరేటర్ మానస, స్థానికులు రాములు పాల్గొన్నారు.

జనం కోసం 'పట్నం' జైలుకు!

బొంరాస్‌పేట: ఫార్మా కంపెనీ ఏర్పాటును తిరస్కరిస్తున్న రైతుల పక్షాన నిలిచి పోరాటం చేసినందుకే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు చేశారని మండల బీఆర్‌ఎస్ నాయకులు అభిప్రాయపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్టు చేయడం బాధాకరమన్నారు. జనంకోసం ఆయన జైలుకెళ్లారన్నారు. లగచర్లలో ఫార్మాకు వ్యతిరేకంగా ఎదిరించిన రైతులపై అక్కసుతోనే అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాహబ్, లచ్చప్ప, డప్పు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

రైతులకు అందుబాటులో ఉంటా



ధారూరు: పత్తిలో తేమ శాతం పరిశీలిస్తున్న ఏఓ సూర్యప్రకాశ్

ధారూరు: గట్టెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఏఓ సూర్యప్రకాశ్ పరిశీలించారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాలని, రైతులకు ఇబ్బంది కల్గించొద్దని కొనుగోలు కేంద్రం ఇంచార్జి రవికుమార్‌కు సూచించారు. అనంతరం ఆయన నాగసమందర్‌లో ఉన్న సాయిబాబా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు తీసుకవచ్చిన పత్తిలో తేమ శాతాన్ని పరిశీలించారు. ఏఓ వెంట ఏఈఓలు సంజూరాథోడ్, సంతోష్‌లు పాల్గొన్నారు.

యాలాల: మండల రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని మండల వ్యవసాయ అధికారి శ్వేతరాణి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈఓ మదన్‌తో కలిసి ఆమె మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం భర్తీ చేసిన మండల వ్యవసాయ అధికారుల నియామకంలో తనకు యాలాల మండలాన్ని కేటాయించినట్లు తెలిపారు. యాలాలలో వ్యవసాయ రంగ ఉత్పత్తుల దిగుబడుల్లో రైతులకు మెరుగైన సలహాలు, సూచనలు ఇస్తానన్నారు.